నేటి నుంచి మహాలక్ష్మీ యాగం


బ్రోచర్‌ను విడుదల చేస్తున్న కమిటీ సభ్యులు

దిల్‌సుఖ్‌నగర్: ఆర్‌కేపురం డివిజన్ వాసవికాలనీలోని అష్టలక్ష్మీ దేవాలయంలో ఆదివారం నుంచి 11వ తేదీ వరకు మహాలక్ష్మీయాగం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ సోమసురేష్, ఫౌండర్ చైర్మన్ గౌరిశెట్టి చంద్రశేఖర్‌గుప్తా, మాజీ చైర్మన్ బంధం దామోదర్, ప్రధాన కార్యదర్శి గంప జగన్ తెలిపారు. శనివారం దేవాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కార్యక్రమానికి సంబంధించిన బ్రోచర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. లోక కల్యాణార్థం శ్రీ భాష్యకారసిద్ధాంత పీఠ వ్యవస్థాపకాచార్యులు త్రిదండి శ్రీరామచంద్ర రామానుజ జీయర్ స్వామి ప్రత్యేక పర్యవేక్షణలో మహాలక్ష్మీ యాగం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ వైస్ చైర్మన్ నాగమల్ల శ్రవణ్‌కుమార్, కోశాధికారి ఆయత అంజయ్యగుప్తా, దాచేపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

వరద నీరు సాఫీగా వెళ్లేందుకు చర్యలు

పహాడీషరీఫ్: జల్‌పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీలో నెలకొన్న వర్షపు నీటి అవుట్‌లెట్ సమస్యను కమిషనర్ బి.వెంకట్రామ్ శనివారం పరిశీలించారు. భరతమాత విగ్రహం నుంచి దిగువకు వచ్చే వర్షపు నీరు ముందుకు సాగకుండా.. పక్కనే ఉన్న నిత్య ఎన్‌క్లేవ్ వాసులు అడ్డుగా గోడ నిర్మించారు. దీంతో వరద దిగువకు వెళ్లకుండా నిలిచిపోతుండటంతో స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. పరిస్థితిని మాజీ కౌన్సిలర్ లక్ష్మీనారాయణ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లగా.. ఆయన పరిశీలించారు. అడ్డుగా ఉన్న గోడను వెంటనే కూల్చివేయాలని సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో నాయకులు లక్ష్మీనారాయణ, అంజనేయులు, వెంకటేశ్, రాఘవేంద్ర, పర్యావరణ అధికారి ఎం.శ్రీను, సిబ్బంది రతన్, కుమార్ పాల్గొన్నారు.

రంగరాజన్ దాడి కేసులోని నిందితుడి విడుదల

చంచల్‌గూడ: చిల్కూరి బాలాజీ దేవాలయం ప్రధాన అర్చకుడు రంగరాజన్‌పై దాడి చేసిన కేసులో ప్రధాన నిందితుడు వీర రాఘవ రెడ్డి గత కొన్ని రోజులుగా చంచల్‌గూడ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్నాడు. శుక్రవారం కోర్టు బెయిల్ మంజూరు చేయడంతో శనివారం జైలు నుంచి విడుదలయ్యాడు.

రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలి


ప్రమాణ స్వీకారం చేస్తున్న కేఎల్ఆర్, దేప భాస్కర్‌రెడ్డి

దిల్‌సుఖ్‌నగర్: అహింస విధానాన్ని ముందుకు తీసుకు వెళ్లడానికి గాంధీ, అంబేడ్కర్ సూచించిన మార్గాన్ని కాంగ్రెస్ పార్టీ ముందుకు తీసుకు వెళ్తుంటే బీజేపీ దేశంలో విచ్ఛిన్నం సృష్టిస్తుందని కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఆర్‌కేపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పున్నా గణేష్ నేత అధ్యక్షతన శనివారం కొత్తపేట పద్మావతి ఫంక్షన్ హాల్‌లో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేఎల్ఆర్, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి హాజరై గాంధీ, అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శాంతియుత వాతావరణంలో స్వతంత్ర పోరాటం నిర్వహించి అన్ని వర్గాలకు సమన్యాయం కల్పించాలని అన్నారు. అంబేడ్కర్ అమలు పరిచిన రాజ్యాంగాన్ని కేంద్ర ప్రభుత్వం అపహాస్యం చేస్తుందన్నారు. ప్రజలను చైతన్యపరిచే విధంగా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కార్యక్రమాల రూపొందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో తీగల అనిత రెడ్డి, చిగురింత పారిజాత, ఉపేందర్ రెడ్డి, సురేష్, వక్కలంక శ్రీనివాస్, ఎస్.కే.మహమ్మద్, రమేష్ నేత, ముస్కు అంజి రెడ్డి ,బండి మధు, శంకర్, ధనరాజ్‌గౌడ్ శివప్రసాద్, ఎల్లయ్య, యాదవ రెడ్డి,లక్ష్మి, సుజాత రెడ్డి, అరుణ, రేణుక, జయశ్రీ, గుల్షన్, ఇమ్రాన్ ఆలీ, దక్కయర్ నాయక్, షఫీ, జగన్నాథం పాల్గొన్నారు.

PUBLIC NOTICE

General public hereby informed that my client Syed Amaar S/o. Syed Ahmed entered into an agreement of sale with Mr. Pagidala Narayana Reddy S/o. Late. P. Narayana Reddy to purchase a house property bearing Municipal No. 17-1-376/444/104-LIGH, admeasuring 162 Square yards, situated at New Santosh Nagar Colony, Saidabad, Hyderabad - 500059, and also paid advance sale consideration. Any person/s, financial institution/s having any objection with regards to the above sale transaction can approach the undersign with all relevant document within 7 days, failing which my client shall proceed with the registration of the said property thereafter no claim will be entertained whatsoever.

Sd/- Syed Muneer, B.Com., LL.M., Advocate
Off: 16-2-742/C/7, Ground Floor, Near Gautham Model School, Asmangadh, Malakpet, Hyderabad - 500 036 (T.S.).
Cell : 9247443067, 8374135515


నివాళి అర్పిస్తున్న మధుయాష్కీగౌడ్ మల్‌రెడ్డి రాంరెడ్డి


సామ రంగారెడ్డి ఆధ్వర్యంలో..


నివాళి అర్పించి మాట్లాడుతున్న కార్పొరేటర్ మధుసూదన్‌రెడ్డి


చంపాపేటలో..

బాబూ జగ్జీవన్‌రామ్ సేవలు చిరస్మరణీయం


హయత్‌నగర్‌లో విద్యార్థులకు పండ్లు పంపిణీ చేస్తున్న నాయకులు

స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘ సంస్కర్త, బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను ఎల్‌బీనగర్, మలక్‌పేట నియోజకవర్గాల్లో శనివారం ఘనంగా నిర్వహించారు. ఆయా ప్రాంతాల్లోని ఆయన విగ్రహాలకు, కూడళ్లల్లో చిత్రపటాలు ఏర్పాటు చేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. బాబూ జగ్జీవన్‌రామ్ ఉప ప్రధానిగా దేశానికి చేసిన సేవలు మరువలేనివన్నారు.

– ఎల్‌బీనగర్, మలక్‌పేట జోన్ల బృందం


ఎల్‌బీనగర్‌లోని బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి


బీజేఆర్ భవనంలో జగ్జీవన్‌రామ్ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న కేఎల్ఆర్, దేప భాస్కర్‌రెడ్డి


జగ్జీవన్‌రామ్ విగ్రహానికి నివాళి అర్పించిన కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ


జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నివాళి అర్పించిన కోట్ల శ్రీనివాస్


ఐఎస్‌సదన్‌లో నివాళులర్పించిన కార్పొరేటర్ జంగం శ్వేతామధుకర్‌రెడ్డి


ఓల్డ్‌మలక్‌పేటలో నివాళులర్పించిన ఎం.రాజ్‌కుమార్


హస్తినాపురం రోషన్‌దౌలలో..


మాదన్నపేట్‌లో..


దళిత నిరుపేద ఐక్యవేదిక ఆధ్వర్యంలో..


మలక్‌పేటలో.. కాంగ్రెస్ సీనియర్ నేత విజయసింహారెడ్డి, సురేందర్‌రెడ్డి, కిరణ్


మూసారంబాగ్‌లో.. నివాళి అర్పించిన బీఆర్ఎస్ అధ్యక్షుడు రఘునందన్‌రెడ్డి, దాసురావు


పూలమాలలు వేస్తున్న కార్పొరేటర్ భాగ్యలక్ష్మి, బీజేపీ నేత సండడి సురేందర్‌రెడ్డి


మూసారంబాగ్ బ్రిడ్జి వద్ద.. మలక్‌పేట ఇన్‌స్పెక్టర్ నరేష్, బీఆర్ఎస్ నేత బాబు సుదర్శన్


జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

డ్రైనేజీ సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తాం

నాగోలు: కొత్తపేట డివిజన్ పరిధి అంబేడ్కర్ బస్తీలో వేధిస్తున్న డ్రైనేజీ సమస్యను త్వరలోనే శాశ్వతంగా పరిష్కరిస్తామని ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన బస్తీలో పర్యటించారు. వర్షం నీరు సాఫీగా పారడానికి సరైన ఔట్‌లేట్ లేకపోవడంతో బస్తీ మునిగిపోతుందని ఈ సందర్భంగా స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన సంబంధిత అధికారికి సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎన్నికలకు ముందు ఈ కాలనీ గుండా నూతన డ్రైయిన్ ఔట్‌లెట్ కోసం దాదాపు రూ. 2 కోట్ల నిధులు మంజూరు చేయించడం జరిగిందని పక్కనే ఉన్న ఎన్‌టీఆర్ నగర్ కాలనీ వాసులు అభ్యంతరం తెలపడంతో పనులు నిలిచిపోయాయని గుర్తు చేశారు. ప్రస్తుతం ఈ ప్రాంతంలో నూతన


స్థానికులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

మ్యాన్‌హోల్స్ ఏర్పాటు చేయించి, ఔట్‌లెట్ పనుల్లో భాగంగా మధ్యలో పెద్ద రాయి అడ్డుగా రావడం జరిగిన నేపథ్యంలో దానిని తొలగించి ఔట్‌టెట్ ఏర్పాటు చేయిస్తామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట మహేష్ రెడ్డి, రాంచందర్, యాదగిరి, కార్తిక్, రమేష్, నారాయణ, శారదా, ఎల్లమ్మ, నర్సమ్మ, పద్మ ఉన్నారు.

రూ.110 కోట్లతో ఎల్‌బీనగర్‌లో అభివృద్ధి పనులు

మన్సూరాబాద్: రూ.110 కోట్లతో ఎల్‌బీనగర్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులను ఈ నెల 7న జిల్లా ఇన్‌చార్జి శ్రీధర్‌బాబు శంకుస్థాపన చేయనున్నారని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కిగౌడ్ తెలిపారు. శనివారం ఆయన తన క్యాంపు కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో జరగని అభివృద్ధి 15 నెలల కాంగ్రెస్ పాలనలో జరుగుతుందన్నారు. ప్రజాప్రభుత్వంలో నియోజకవర్గానికి నిధులు మంజూరు అవుతుంటే ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అక్కసుతో ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారన్నారు. ప్రొటోకాల్ లేకుండా శిలాఫలకాలు ఏర్పాటు చేస్తున్నారని మండిపడ్డారు. హస్తినాపురం కార్పొరేటర్ సుజాతానాయక్‌పై అవమానకరంగా మాట్లాడి, కాపాడాలంటూ అసెంబ్లీలో సీఎం, మంత్రుల చుట్టూ తిరిగుతున్నాడని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కష్టపడి గెలిపిస్తే మోసం చేసి బీఆర్


కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతన్న మధుయాష్కిగౌడ్

ఎస్‌లోకి వెళ్లిన సుధీర్‌రెడ్డి, నేడు మళ్లీ కాంగ్రెస్‌లోకి వస్తానని చెప్పడం సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడిన కార్యకర్తలకు గుర్తింపు ఉంటుందన్నారు. ఈ సమావేశంలో మల్‌రెడ్డి రాంరెడ్డి, కార్పొరేటర్లు దర్పెల్లి రాజశేఖర్‌రెడ్డి, రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి, సుజాతనాయక్, నాయకులు ముద్దగౌని రాంమ్మోహన్‌గౌడ్, వజీర్‌ప్రకాష్‌గౌడ్, చెన్నగోని రవీందర్, కుంట్ల నర్సింహ్మయాదవ్, శ్రీపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కేటాయించాలి

నాగోలు: రాష్ట్రంలో రానున్న ప్రతి ఎన్నికల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కేటాయించాలని విద్యార్థుల రాజకీయ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు యెచ్చు సునీల్ అన్నారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో భూములు, అగ్రవర్ణాల చుట్టూ అధికారం కాకుండా సమాజంలో ఉన్న పీడిత ప్రజలు అధికారంలోకి రావాలని వారి సమస్యలను వాళ్లే పరిష్కరించుకునే ఆయుధం బీసీ, ఎస్సీ, ఎస్టీలకు అందజేయాలన్నారు. గ్రేటర్ హైదరాబాద్‌ను ఒక యూనిట్ లాగా తీసుకొని రానున్న బల్దియా ఎన్నికల్లో 50 శాతం రిజర్వేషన్లు బీసీలకు కల్పించి వారిని గెలిపించుకునేందుకు పార్టీ శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

కార్పొరేట్ కళాశాలల దోపిడీని అరికట్టాలి

హస్తినాపురం: కార్పొరేట్ కళాశాలల దోపిడీని అరికట్టాలని తెలంగాణ కార్పొరేట్ విద్యా నియంత్రణ జేఏసీ చైర్మన్ చెన్నోజు శ్రీనివాసులు పేర్కొన్నారు. హస్తినాపురంలో శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ..దోపిడీకి పాల్పడుతున్న కళాశాలలపై తాము ఫిర్యాదు చేసినా అధికారులు చర్యలు తీసుకోకపోవడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. వేసవి సెలవులలోనూ కొన్ని కళాశాలలు తరగతులు నిర్వహిస్తున్నారని ఆరోపించారు.



వ్యక్తి అదృశ్యం


లతీఫ్ పఠాన్

మలక్‌పేట: నమాజ్‌కు వెళ్లిన ఓ వ్యక్తి అదృశ్యమైన ఘటన మలక్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్సై సురేష్ వివరాల ప్రకారం.. రంగారెడ్డి జిల్లా తుర్కయంజాల్ గ్రామానికి చెందిన లతీఫ్ పఠాన్(50) ఈద్ మిలాద్ నిమిత్తం మూసారంబాగ్ తీగలగూడకు చెందిన వరసకు సోదరుడైన మహమ్మద్ నదీమ్ ఇంటికి వచ్చాడు. ఈ నెల 4న శుక్రవారం మలక్‌పేట సాలార్ ఈ మిల్లత్ మసీద్‌లో శుక్రవారం నమాజ్‌కు వెళ్లి ఇంటికి రాలేదు. చుట్టు పక్కల ప్రాంతాల్లో వెతికినా ఫలితం లేకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. లతీఫ్ పఠాన్ మానసిక స్థితి సరిగాలేదని కుటుంబ సభ్యులు తెలిపారు.

అధ్వానంగా వర్ధనగర్ కాలనీ రహదారులు





హయత్‌నగర్: అస్తవ్యస్త రహదారులతో వర్ధనగర్ కాలనీ వాసులు అవస్థలు పడుతున్నారు. మౌలిక వసతుల కల్పనపై ఎన్నికల సమయంలో భారీ హామీలు ఇచ్చిన ప్రజా ప్రతినిధులు ఆ తర్వాత ఇటువైపు రావడం మానేశారని స్థానికులు మండిపడుతున్నారు. రూ. లక్షల్లో ఖర్చు చేసి ఆధునిక సౌకర్యాలతో ఇళ్లు నిర్మించుకున్నా, కాలనీలో అంతర్గత రహదారుల లేక నానా ఇక్కట్లకు గురవుతున్నామని వాపోతున్నారు. వర్షాకాలంలో మట్టి రోడ్లలో గుంతలు ఏర్పడి ప్రమాదాలు సైతం చోటు చేసుకుంటున్నాయని వాపోతున్నారు. కాలనీలో పారిశుద్ధ్య నిర్వహణ పూర్తిగా అస్తవ్యస్తంగా మారింది. రోడ్ల ఇరువైపులా, ఓపెన్‌ప్లాట్లలో, కాలనీల మలుపుల్లో ఎక్కడ చూసినా చెత్త కుప్పలే కనిపిస్తున్నాయి. ఉన్నతాధకారులు స్పందించి కాలనీ సమస్యలను పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.


అష్టలక్ష్మీ ఆలయంలోని సీతారాముల స్వామి


కుర్మగూడలో సీతారామాంజనేయస్వామి


ఆర్‌కేపురం పార్కులో కల్యాణానికి చేసిన ఏర్పాట్లు

రామయ్య కల్యాణానికి సర్వం సిద్ధం


మన్సూరాబాద్ చౌరస్తాలోని పురాతన హనుమాన్ దేవాలయానికి రంగుల వేయిస్తున్న నిర్వాహకులు

కల్యాణ వైభోగమే.. శ్రీసీతారాముల కల్యాణ వైభోగమే అంటూ రాములోరి కల్యాణాన్ని వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. శ్రీరామనవమిని పురస్కరించుకుని ఎల్‌బీనగర్, మలక్‌పేట నియోజకవర్గాల్లోని ఆయా దేవాలయాలను ముస్తాబు చేశారు. ఆలయాల ముందు చలువ పందిళ్లు, ప్రత్యేక అలంకరణలతో కల్యాణానికి ఏర్పాటు చేశారు.

– ఎల్‌బీనగర్, మలక్‌పేట జోన్లబృందం


ధర్మనిలయంలో కొలువుదీరిన సీతారాముడు

దృష్టి మరల్చి బంగారు ఆభరణాల అపహరణ

ముగ్గురు మహిళల రిమాండ్

చంచల్‌గూడ: దృష్టి మరల్చి బంగారు ఆభరణాలను అపహరిస్తున్న ముగ్గురిని మాదన్నపేట పోలీసులు రిమాండ్‌కు తరలించారు. పోలీసుల వివరాల ప్రకారం.. మీర్‌పేటకు చెందిన లక్ష్మమ్మ (74) గత నెల 25న బ్యాంక్ పని నిమిత్తం పిసల్‌బండాకు వచ్చి ఇంటికెళ్లడానికి బస్టాండ్‌లో వేచి చూస్తుండగా ముఖానికి చున్నీతో ఉన్న ముగ్గురు మహిళలు ఆమెతో మాట కలిపారు. బస్సు రావడంతో మీరు అడిగిన బస్సు ఇదేనని ఎక్కించారు. కొంత దూరంతో వెళ్లిన తర్వాత ముగ్గురు మహిళలు దిగి వెళ్లిపోయారు. బస్సు సైదాబాద్ వైపు వెళ్తుండగా గమనించిన ఆమె మాదన్నపేట మార్కెట్ దారిలో బస్సు దిగింది. తన మెడలో ఉన్న 2.6 తులాల బంగారు గొలుసు కలిపించకపోవడంతో తనతో మాటలు కలిపిన మహిళలు దృష్టి మరల్చి తన గొలుసు దొంగలించినట్లు నిర్ధారించుకుని పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు మున్నియండి రమ్య(27), మీనా(30), ముతిమర్రి (30)ను అదుపులోకి తీసుకుని వివధ ప్రాంతాల్లో చోరీలకు పాల్పడిన 9 తులాల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించారు. వీరంతా తమిళనాడుకు చెందిన వారుగా పోలీసులు గుర్తించారు. వీరిపై కంచన్‌బాగ్, సరూర్‌నగర్, మాదన్నపేట, పంజాగుట్ట పీఎస్‌ల పరిధిలో జరిగిన దృష్టి మరల్చిన కేసుల్లో నిందితులుగా ఉన్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, శ్రద్ధాంజలి, వర్ధంతి, జయంతి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, నోటీసులు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక కొరకు సంప్రదించండి.
9666021515
9912220363
9912220365